
నవభూమి

జిల్లా అనుబంధం

26 జులై,2025 శనివారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

# తల్లాడ పీహెచ్సీ తనిఖీ

## ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ

### మండలంలో సమస్యలను పరిష్కరించాలని బీజేపీ నేతల వినతిపత్రం





**తల్లాడ, నవభూమి, జూలై 25:** తల్లాడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలన భాగంగా ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ విచ్చేసిన సందర్భంగా మండలంలో ఉన్నటువంటి సమస్యలను తల్లాడ మండల భాజపా నాయకులు వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సమస్యల్లో ప్రధానంగా ప్రస్తుత వర్షాకాలంలో మండలంలో అన్ని గ్రామాలలో పారిశుధ్యం సరిగాలేదని గ్రామాల్లో దోమలు వలన ఎక్కువ ప్రజలకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని దోమల నివారణ కోసం ఫాగింగ్ చేసి పారిశుధ్యం మంచిగా ఉండే విధంగా ఉండాలని అలాగే సీజన్ వ్యాధులైన డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా కుండా స్థానిక అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని తను వినతిలో పేర్కొన్నా రు. అదేవిధంగా గ్రామంలో గ్రామం మధ్యలో ఎన్ఎస్పి కాలువ ప్రవహిస్తున్నందున ఇరువైపులా ఉన్నటువంటి గృహం వారికి ఎస్సీ కాలనీలో కనీసం వర్షపు నీరు బయటకు వెళ్లకుండా అక్కడ కాలనీ మునిగిపోతుందని, చిన్నపాటి వర్షం కురిసిన మురుగునీరు బయటకు వెళ్లకుండా కాలనీలో ఇళ్లల్లోకి నీరు చేరుతున్నాయని, ఎస్సీ కాలనీకి ప్రత్యేకమైన డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని గ్రామ మధ్యలో పారుతున్న ఎన్ఎస్పీ కాలనీకి ఇరువైపులా లైనింగ్ చేసి నీరు బయటకు పోకుండా చేయాలని కాలువ కట్టకు ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ సౌకర్యం చేపట్టాలని కాలవకు ఇరువైపుల డ్రైనేజ్ సౌకర్యం కల్పించాలని అక్కడ నివసిస్తున్న కాలనీవాసులు బాధలు తీర్చాలని. వినతిపత్రంలో పేర్కొనడం జరిగింది. మరియు తల్లాడ మండలంలోని సొసైటీలకు రైతులకు సరిపోను యూరియాని సరఫరా చేయలేకపోతున్నాయని, పెద్ద సొసైటీ అయినా తల్లాడకు యూరియా కొరత ఏర్పడుతుందని, ప్రస్తుతం రైతన్న యూరియా ఎంత అవసరం ఉందని గత వారం రోజులుగా సొసైటీ యూరియా రాక రైతులు నానా అవస్థలు పడుతున్నారని ప్రస్తుత సమయంలోరైతన్న యూరియా ఎంత అవసరం ఉన్నందున తక్షణమే రైతుల అవసరాల మేరకు తల్లాడ మండల సొసైటీలు అన్నిటికి యూరియాను సరఫరా చేసి రైతుల సమస్యలను, తీర్చాలని వినతిపత్రంలో పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా నాయకులు ఆపతి వెంకటరామారావు జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ రైతులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పేరు చెప్పి

## అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు

- ❑ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు అనుకూలమైన వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు
- ❑ అధికారులు...ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిందే వింటున్న తీరు
- ❑ అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి..సత్యంపేట మహిళల వినతి





**ములకలపల్లి జూలై 25 నవభూమి:** అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాళ్లకు అనుకూలమైన వాళ్లకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నారు. అధికారుల కూడా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పిందే ఫైనల్ అంటున్నారు. అనర్హులను లబ్ధిదారులుగా సిపార్సు చేస్తున్నారని మాదారం గ్రామపంచాయతీ లోని సత్యంపేట గ్రామ గిరిజన మహిళలు వాపోయారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మొదటి విడత లో మా పేర్లు ఎందుకు ఎంపిక చేయలేదని అడుగగా రెండవ లిస్టులో మిమ్ములను ఎంపిక చేస్తాం అని చెప్పి రెండవ విడతలో కూడా మా పేర్లు ఎంపిక చేయకుండా అనర్హులను ఎంపిక చేశారాని మండిపడుతున్నారు. ఎంపిక చేసిన పేర్లు ఎంక్వయిరీ పారదర్శకంగా జరపాలని అనర్హుల పేర్లను లిస్ట్ నుంచి తొలగించి అర్హులకు ఇల్లు ఇవ్వాలని సత్యం పేట గ్రామానికి చెందిన మహిళలు సడియం సుభద్ర,సున్నం నాగమణి,మడివి వెంకటరమణ,కట్టం వెంకటలక్ష్మి,కాకా సీత, కట్టం కుమారి,స్వప్న,బేబీలు స్థానిక అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణను కోరారు. ఎంక్వయిరీ ఆఫీసర్ని వివరణ అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడం తో మరింత గందరగోళం ఏర్పడి ఇక ఎప్పటికి మాకు ఇండ్లు రావని ఆందోళనలో ఉండిపోయామని మండిపడుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్పందించి వెంటనే అనర్హులను తొలగించి అర్హులైన మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని వేడుకుంటున్నా సదురు మహిళలు.

## గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ కోసం

# ప్రత్యేక కార్యక్రమం

❑ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జూల్కై 25 నవభూమి ప్రతినిధి:** మన జిల్లా గిరిజన ( ఆదివాసి )యువత భవిష్యత్తు కోసం ఆర్థికంగా,నైపుణ్య పరంగా ఎదగాలని జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ నేషనల్ లెవెల్ శిక్షణ సంస్థ నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సులో మొదటి దశగా మన జిల్లాలోని పది మంది గిరిజన యువతకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ కోర్స్ మూడు నెలల పాటు కొనసాగుతుంది. కోర్సు ఫీజు రూ.5,000 కాగా, వసతి, భోజనానికి కలిపి మొత్తం రూ.15,000 వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. కోర్సు ఫీజు 5000 రూపాయలను జిల్లా యంత్రాంగం ద్వారా భరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.మన జిల్లా అటవీ ప్రాంతం కావడం వల్ల టింబర్, ఇతర చెక్క సామాగ్రి అందుబాటులో ఉండటం వల్ల ఫర్నిచర్ రంగంలో యువతకు అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ కోర్సు ఎంపిక చేయడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ శిక్షణ పూర్తి చేసిన అనంతరం నెలకు రూ.15,000 పారితోషికంతో శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్ ఎస్ టి ఐ నుండి శిక్షణ పొందిన వారికి హైదరాబాదులోని ప్రఖ్యాత సంస్థల నుండి తక్షణమే అప్రెంటిషిప్ అవకాశాలు లభిస్తాయి. శిక్షణ అనంతరం బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కోర్సు ద్వారా ప్రత్యేకంగా ఎస్టీ (ఆదివాసీ) యువతకు ప్రయోజనం కలిగేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ దూరంగా ఉందని, ఒంటరిగా ఉండాలంటే ఎలా అని భయపడకుండా ఆసక్తి గల ఆదివాసి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వచ్చే దఫాల్లో బాలికలకు కూడా ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశం ద్వారా మీరు ఉద్యోగం పొందవచ్చు లేదా స్వయం ఉపాధి ప్రారంభించవచ్చు. మీ భవిష్యత్తు కోసం మూడు నెలలు కష్టపడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పొందిన యువతకు దేశవ్యాప్తంగా అవకాశాలున్నాయి. ఇది భవిష్యత్ నిర్మాణానికి మనం వేసే ఒక మెట్టు అని అన్నారు. ఈ శిక్షణపై ఆసక్తిగల యువతకు అవగాహన కల్పించేందుకు జూలై 29న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నాము. 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఆదివాసి యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

# ముగ్గురు సైబర్ నేరస్థుల అరెస్టు



**ఖమ్మం క్రైం, నవభూమి, జూలై 25:** ఆధార్ కార్డ్ ఆధారంగా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, జాబ్ ఫ్రాడ్స్, మనీలాండరింగ్ జరిగాయని ఈ కేసులలో ముగ్గురిని అరెస్టు చేశామని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలం కి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీ లాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ.9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన డి. యెర్రి స్వామిని అరెస్ట్ చేసి విచారించగా తనతో పాటు మరో ఇద్దరు ఈ. లక్ష్మానాయక్, కె. నారాయణ రెడ్డి కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. అట్టి ముగ్గురిని అనంతపురంలో అరెస్ట్ చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్యపాత్ర వహించిన సైబర్ క్రైం ఇన్- ఛార్జి డి.ఎస్పి. టి. లక్ష్మినారాయణ, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీ, ఎస్సైలు రంజితకుమార్, విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సి.పి అభినందించారు.

## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు



**జూలురుపాడు, జూలై 25 (నవభూమి ప్రతినిధి)–** వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు మంగిలాల్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గ అభివృద్ధికి ముఖ్యంగా మండల సర్వతోముఖ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,రాబోయే రోజులలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్య కర్తలంతా ఏక తాటి పై నిలచి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో దుద్దుకూరు మధు, వేల్పుల నరసింహారావు,కంచర్ల హరీష్,రామిశెట్టి నాగేశ్వర రావు,ప్రియాంక,లక్ష్మి, రాంబాబు,లచ్చు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పాపకొల్లు,గుండెపూడి గ్రామాలలో వేడుకలు నిర్వహించారు.ఆయా కార్య క్రమాలలో కాళ్లూరు వెంకటేశ్వర రావు,సుమంత్ తది తరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు.. కరెంట్‌తో జాగ్రత్త!



**గుండాల జులై 25 నవభూమి:** భారీ వర్షాలు.. కరెంట్‌తో జాగ్రత్తగా ఉండాలని గుండాల సిఐ రవీందర్, గుండాల ఎస్ఐ సైదా రావుఫ్ అన్నారు. గత కొన్ని రోజులుగా మండలంలో వర్షాలు దంచికొడుతున్నాయి. వానాకాలంలో కరెంట్‌తో జాగ్రత్తగా ఉండాలి. వర్షం పడేటప్పుడు విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఉండకూడదు. రోడ్ల వెంట ఉన్న కరెంట్ స్తంభాలను తాకకూడదు. తడి చేతులతో స్విచ్‌లు, ప్లగ్‌లు ముట్టుకోకూడదు. దుస్తులు అరబెట్టే తీగలకు కరెంట్ వైర్లు తాకకుండా చూసుకోవాలి. ఎవరికైనా పొరపాటున షాక్ తగిలితే చెక్క, ప్లాస్టిక్ వస్తువులతో రక్షించాలి. అదేవిధంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు చెరువులు కాలువల వద్దకెళ్లి చేపలు పట్టడం, ఈత కొట్టడం లాంటివి చేయకూడదు. ప్రజలు విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని కోరారు

## భూతం పిచ్చమ్మ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**అశ్వాపురం జులై 25 నవభూమి:** అశ్వాపురం మండలం, గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖా అధ్యక్షుడు భూతం వెంకన్న తల్లి భూతం పిచ్చమ్మ దశదిన కర్మల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, చెంచల రాము, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు ధరావత్ హర్ష, యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, యెన్నా సంగీతరావు, కోలా శశికాంత్, బండారు జనార్ధన్, కుంట్ల రాఘవ రెడ్డి, రాసాల రాములు, బొబ్బాల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఒర్రె కొమరయ్య, తోట సత్యనారాయణ, బొల్లినేని నాగరాజు, సబ్కా పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



## ఉత్సాహపూరిత వాతావరణంలో టియుడబ్ల్యూజె జిల్లా మహాసభలు

### ■ అధ్యక్ష, కార్యదర్శులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు





**ఖమ్మం, నవభూమి జులై 25:** టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. గురువారం వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగిన మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా –మైసా పాపారావు, కోశాధికారిగా నాగండ్ల శివానంద లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, పాపారావులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రధానంగా అక్రిడేషన్లు, హెల్త్ కార్డులతో పాటు ప్రధానంగా నివాస స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్యక్షులుగా సామినేని కృష్ణమురారి, ఎస్ కె మోహినుద్దీన్, పోలంపల్లి నాగేశ్వరరావు, తాతా శ్రీనివాసరావు, గోపాలరావు, సహాయ కార్యదర్శులుగా ఖాదర్, సత్యనారాయణ, బాలస్వామి, ఆలస్యం అప్పారావు, ఆనం చిన్ని రామారావుతో పాటు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

**రాంనారాయణ, మురారిని సన్మానించిన యూనియన్ బాధ్యులు**

యూనియన్ మహాసభలకు సహకరించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, సీనియర్ నాయకులు సామినేని కృష్ణమురారిని శుక్రవారం సన్మానించారు. స్థానిక జెడ్పి హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానం జరిగింది. ఈ సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత యూనియన్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



నర్వనేని వెంకట్రావు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, ఖమ్మం నగర –అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధనాచారి, యూనియన్ బాధ్యులు ఎస్ కె మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం, ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### ■ బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 25–** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు అన్యాయం చేస్తున్నాయని బహుజన ముక్తి మట్టి ప్రసాద్ అన్నారు. పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. తమిళ నాడులో 69 శాతం తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేసిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిన 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్లో ఆమోదింపజేసి తొమ్మి దవ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రపతితో ఆమోదం కల్పించి చట్టం చేయాలన్నారు. అల్ప సంఖ్య గల 10 శాతం ఉన్న అగ్ర వర్ణాలకు ఈ డబ్ల్యూఎస్ కొరకు ఏ ఉద్యమాలు జరిగా యని ప్రశ్నించారు. ఎలాంటి ఉద్య మాలు లేకుండా రాత్రికి రాత్రే పార్లమెంట్లో ఈడబ్ల్యూఎస్ ఆమోదం ఏ రాజ్యాంగ అంశం వలన వచ్చిందన్నారు. సుప్రీంకోర్టు 50శాతం నిబంధన అమలు చేసే సందర్భంలో గుర్తు రాలేదా అని



ప్రశ్నించా రు. దేశవ్యాప్తంగా బీసీలు ఉద్యమిస్తున్న బీసీగా వ్యవహరించ బడుతున్న ప్రధానికి ఎందుకు కనిపించట్లేదన్నారు. తెలంగాణ ప్రజల పట్ల ఎందుకు ఇంత వివక్షత చూపిస్తున్నారని ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల వలన బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం తప్ప ఏమి ఒరగలేదన్నారు. ఇట్టి దుస్థితికి కారణం ఈవీ ఎంచే చేపట్టే ఎన్నికలు, రాజ్యాంగబద్ధమైన బ్యాల్లాట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించి గెలిచి చూపించాలన్నారు. బీసీల ఓట్లతో గెలిచి కృతజ్ఞత భావం మరిచి బీసీలకు అన్యాయం చేస్తున్న ఈ పార్టీలకు పతనం మొదలైందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ బహుజన ముక్తి పార్టీ కార్యదర్శి ఖమ్మం జిల్లా బాలాజీ టౌన్ ప్రెసిడెంట్ రాజు రఘునాధపాలెం అధ్యక్షులు రవి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల నెరవేస్తున్న భట్టి విక్రమార్క

**చింతకాని, నవభూమి, జూలై 25:** డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేద ప్రజల సొంత కల నెరవేరుతున్నారని చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేయిస్తున్న భట్టి విక్రమార్క కు లబ్ధిదారులు రుణపడి ఉంటారన్నారు. నిరుపేదలకు అండగా భట్టి విక్రమార్క చేస్తున్న సేవలు మరువలేనివని తెలియజేశారు. మండలంలో నిరుపేదలకు ఐదు లక్షలతో గృహ నిర్మాణం చేసుకునేందుకు ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధి చేకూరడం బట్టి విక్రమార్క పని తీరుకు నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధివిధానాలతో ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వంగూరి రమేష్, మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు షేక్ మదర్ సాహెబ్, కూరపాటి రామ్మోహన్ రాజు, రిటైర్డ్ మేజర్ గునిగంటి వీరస్వామి, నేరేడ నాగరాజు, దోమకొండ శీను, బత్తుల నాగేశ్వరరావు, చల్లా



నరసింహారావు, పెనుగొండ ప్రసాద్ లబ్ధిదారురాలు పెనుగొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలేపొంగు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి



**తిరుమలయపాలెం నవభూమి జులై 25** – తిరుమలాయపాలెం మండల మరియు ఎర్రగడ్డ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శి ఎర్రగడ్డ గ్రామశాఖ అధ్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారడం వల్ల రాష్ట్రంలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది పొలం పనులకు వెళ్లే వ్యవసాయ కూలీలు వర్షం కురిసే సమయంలో చెట్ల కిందికి వెళ్ళొద్దని పిడుగులు పడే అవకాశం ఉంటుంది ఎత్తైన చెట్లు త్వరగా పిడుగులను ఆకర్షిస్తాయని సూచించారు అలాగే కరెంట్ స్తంభాలు, విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లనుతాకకండి మ్యాన్‌హెూల్స్, డ్రైనేజీల వద్ద జాగ్రత్తగా నడవండి. ఉధృతంగా ప్రవహించే వాగులు, చెరువుల వద్దకు వెళ్లకండి. వరద ప్రవాహానికి పాములు తేలు విష పురుగులు కొట్టుకొని వచ్చి వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది ముఖ్యంగా పిల్లలు పెద్దలు వాగులు వంకలు పొంగే సమయంలో చేపల వేటకు వెళ్ళొద్దని వ్యవసాయ మరియు వన ప్రాంతాల్లో విషసర్పాలపై అప్రమత్తంగా ఉండండి పాత గోడలు, పురాతన ఇండ్లలో ఉంటే ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోండి అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అత్యవసర సమయంలో అధికారులను సంప్రదించండి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలని వారికి విజ్ఞప్తి చేశారు మరియు వర్షాల వల్ల మంచినీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది ప్రతి ఒక్కరూ కాచి వడపోచిన నీరు త్రాగాలని లేకపోతే అంటు వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉంటుంది ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు

## ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం



**గార్ల, నవభూమి, జులై 25:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గార్ల మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చింత మౌనిక, మల్లెల నాగమణిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల శుక్రవారం తెలిపారు. స్థానిక మంగపతిరావు భవనంలో జరిగిన ఐద్వా మండల 8వ మహాసభలో వీరితోపాటు కోశాధికారి గా తాళ్లపల్లి రమాతో పాటు మరో 25 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మహిళలపై రోజు రోజుకు హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, మహిళ హక్కుల చట్టాలను అమలు చేయడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయని, పాలకుల చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభలకు మహిళలు భారీగా తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కె. కవిత, అలవాల సత్యవతి, భాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు అపోలో ఆస్పత్రిలో కురసాలకు పరామర్శ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 25:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ అనారోగ్యానికి గురై హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలియగానే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, జెన్నాయికోడే జగన్మోహన్ లతో కలిసి శుక్రవారం సాయంత్రం అపోలో ఆస్పత్రికి వెళ్లి సత్యనారాయణను పరామర్శించి, త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రేషన్ కార్డుల పంపిణీతో చిత్తశుద్ధిని చాటిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- జగన్నాధపురంలో ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి కొత్త రేషన్ కార్డుల పంపిణిలో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ జులై 25 నవభూమి ప్రతినిది:** కొత్త రేషన్ కార్డుల పంపిణీతో తెలంగాణా లోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురంలో కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత



10 సంవత్సరాలుగా ఎలాంటి రేషన్ కార్డుల పంపిణీ జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అది సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ వర్గాల శ్రేయస్సుకై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుతున్నదని, ప్రజలు ప్రభుత్వానికి మద్దతు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి. ఓ. మధు, జిల్లా సివిల్ సప్లై అధికారి రుక్మిణి, తహసీల్దార్ దారా ప్రసాద్, ఎం. పి. డి. ఓ. విజయ్ భాస్కర్ రెడ్డి, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్. ఐ లు రవి కుమార్ రెడ్డి, నళిని కుమార్, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నాయకులు వై. వెంకటేశ్వర్లు, గంధం నరసింహారావు, భూక్యా గిరి ప్రసాద్, పాషా, సిపిఐ నాయకులు ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెల్ల రేషన్ కార్డుకోసం పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



**పాల్వంచ జులై 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో, పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైందన్నారు. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో



కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగిందన్నారు. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చామన్నారు. ఇంకా దాదాపు రెండు వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1,727 కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3,584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నామన్నారు.

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.....**

కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తక్కువ సమయం లోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టామని, అలాగే కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశామన్నారు. ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని, వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించాలి



**గార్ల, నవభూమి, జులై 25:** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) ఆధ్వర్యంలో తహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ కు అందించిన వినతి పత్రం ప్రతులను కమిటీ సభ్యులు శుక్రవారం స్థానిక విలేఖరులకు అందించారు.అన్ని క్యాడర్లో బదిలీలు పదోన్నతులు షెడ్యూల్ విడుదల చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు 25 ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉంచాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయడం తో పాటు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పండిట్ , పీఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని,పిఆర్సి నివేదికన అమలు చేయాలని,డీఈవో, డిప్యూటీ డిఇఓ,యంఈఓ, డైట్, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేయాలని వినతి పత్రం కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్పిసి నాయకులు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,సంతు ,బాలాజీ ,సుందర్ కుమార్ నరసింహస్వామి, మోకాల రాంచంద్రు,వీరస్వామి, వెంకన్న, యాకయ్య, సతీష్, నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు



**గార్ల, నవభూమి, జులై 25:** ఎరువులు అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకొంటామని, అక్రమార్కులు ఎంతటి వారైనా ఉపేక్షించ బోమని మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస్ రావు ఎరువుల డీలర్స్ ను హెచ్చరించారు.గార్ల మండలం పరిధిలోని పుల్లూరు, మండల కేంద్రమైన గార్ల లో పలు ఎరువుల దుకాణం లను మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు తో కలిసి శు క్రవారం తనిఖీ చేపట్టి స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్ ఇన్వాయిస్ లు ఈపాస్ మెషిన్స్ క్షుణ్ణంగా పరిశీలించినారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎరువులను సాఫీగా పంపిణీ చేయాలని డీలర్స్ ను కోరారు. ఎరువులు జిల్లా లో సరిపడా అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మోతదు కు మించి రసాయన ఎరువులు పంటలకు వాడవద్దని రైతులకు సూచించారు. ఎరువులు అమ్మకం లో అక్రమాలకు పాల్పడితే సంబందించిన ఎరువుల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- నూతన రేషన్ కార్డులు కల్యాణలక్ష్మి చెక్కుల, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ







**అశ్వాపురం జులై 25 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలో గల రైతు వేదికలో తహశీల్దార్ మణిధర్ అధ్యక్షతన జరిగిన నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అశ్వాపురం మండలానికి చెందిన 20 మంది లబ్దిదారులకి సుమారు రూ.20 లక్షలు 2,320 ల విలువ గల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి అనంతరం 216 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలియజేశారు. మీ కుటుంబంలో ఆడబిడ్డకు పెళ్లి చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధులను అందజేస్తుందని ఈ డబ్బులు జాగ్రత్తగా మీ కుటుంబ అవసరాలకు వాడుకోవాలని తెలియజేశారు. ప్రతి పేదవాడు సొంతింటి కల నిజం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎటువంటి అవకతవకలకు వీలు లేకుండా పకడ్బందీగా అర్హుల ఎంపిక జరిగిందని ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల ను నెరవేర్చేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని ప్రస్తుతం ప్రతి పేదవాడికి సన్న బియ్యం కూడా అందిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీవో ముత్యాలరావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షరీపుద్దీన్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖదీర్, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి,యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కానిస్టేబుల్ హనుమంతు అంటున్న గ్రామస్తులు

**కొత్తగూడెం జులై 25 నవభూమి ప్రతినిధి:** అతను అంతరిలా చూస్తూ వెల్లిపోలేదు.... వ్యవస్థలోని లోపాలపైన విమర్శించుకోకుండా తన వల్ల అయిన సహాయం చేసి ఎవ్వరూ కూడా ప్రమాదాలభారీన పడి క్షతగాత్రులు కావద్దని భావించాడు. వెంటనే తాను డ్యూటీలో చేరినప్పుడు చేపించిన ప్రతిజ్ఞ తకు గుర్తుకు వచ్చింది. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రమాద ప్రాంతమని తెలిపేలా తనకు అందుబాటులో ఉన్న జెండా తోరణాలను సేకరించి గోతి చుట్టూ కట్టి తన వృత్తి ధర్మాన్ని నిలుపుకున్నాడు కానిస్టేబుల్ హనుమంతరావు. వివరాలు ఇలా ఉన్నాయి. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో ప్రగతి వనంవద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా రోడ్డుకు రెండువైపులా గోతులను తొవ్వారు కాని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. గోతుల్లో నీరు చేరింది. అవి గోతుల్లా లాగా అగుపడకుండా నీటితో రోడ్డుకు సమాంతరంగా మారడంతో రాత్రి వేళల్లో తెలియని వ్యక్తులు రోడ్డు అనుకొని గోతిల్లో పడితే వాహనదారులు క్షతగాత్రులు అవుతారు. ప్రమాద తీవ్రత ఎక్కువ అయితే చనిపోయే ప్రమాదం ఉంది. ప్రమాద బారిన పడితే ఒక కుటుంబం పరిస్థితి ఏమిటి అని, జరగరానిది జరిగితే కుటుంబానికి జరిగే లోటును పూడ్చులేమని భావించి. ఇది ప్రమాద ప్రదేశం అని తెలిపేలా వర్షంలో తడుస్తూ తమకు దగ్గరలోని కిందపడి ఉన్న ఒక పార్టీకి చెందిన తోరణాన్ని అతడు, అతని స్నేహితులు, మునవర్, ఈశ్వర్



సహాయంతో ఆ తోరణాలను పనిప్రదేశం చుట్టూ కర్రను పాతి ప్రమాద సూచకగా తెలిపే విధంగా ఏర్పాటుచేశాడు. గతంలో కూడా హనుమతరావు రాత్రి డ్యూటీని ముగించుకొని రుద్రంపూర్ తన ఇంటికి వస్తున్న క్రమంలో హెడ్ ఆఫీస్ వద్ద ద్విచక్ర వాహనదారుడు ప్రమాదంలో గాయపడిన కొట్టుకుంటూ ఉంటే అందరూ చూస్తూ వెళ్లిపోయారు కానీ హనుమంతు వ్యక్తిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి ప్రాణదానం చేసిన సంఘటన కూడా ఉంది. హనుమంతు అతని మిత్రులుచేసిన పనిని గ్రామస్థులు అభినందించారు.

# మానవ సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణలోనే ఉంది

- జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు, షేఖ్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం జులై 25 నవభూమి ప్రతినిధి:** అభివృద్ధి సమాజ హితం కోసం కావాలి, అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగించే రాదు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మస్జీద్ ఎ అలి ఆయన ప్రసంగిస్తూ, సమాజానికి హాని కలిగించకుండా జీవించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. జీవకోటి మనుగడకు ఆధారమైన నీటిని కలుషితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు మూలం అయిన చెట్లను పెంచాలని కోరారు. 1500 సంవత్సరాల క్రితం అవతరించిన ఖురాన్ లో సృష్టి కర్త సృష్టిని సమతుల్యం గా సృష్టించినాడని ఆ సమతుల్యతను భంగం కలిగించ రాదని హెచ్చరించడం జరింగింది. భూమి మీద ఒక మొక్క నాటితే స్వర్గంలో దైవం మీకోసం ఒక మొక్క నాటుతాడని, నాటిన చెట్టు వల్ల పశుపక్ష్యాదులు, మనుషులు లబ్ది పొందినంత కాలం మీ ఖాతా లో పుణ్యాలు వ్రాయబడుతాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత ఆరోగ్య కరమైన జీవితం కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా, మస్జీద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్( బాబా), జావిద్,



మస్తాన్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులు చట్టాలు కోసం మాట్లాడండి

## ■ ఇల్లెందు, అశ్వారావుపేట ఎమ్మెల్యే లకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ వినతి పత్రాలు





**గుండాల జులై 25 నవభూమి:** ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ నాయకత్వంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి నిరుద్యోగులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలు పరిష్కారానికి 31శాఖలను కలుపుకొని జీవో ఎంఎస్ నెంబర్ 3ను చట్టం చేసే విధంగా తీర్మానం చేయుట, ఏజెన్సీ పరిధిలోని అన్ని శాఖ ల ప్రమోషన్ లో జీఓ నెంబర్ 2 ద్వారా అడ్వాకసి అనే విధానం తెచ్చి రూల్ అఫ్ రిజర్వేషన్ కూడా వర్తించకుండా మనం పూర్తిగా అన్యాయం అవుతున్నము కావున ఈ విధానం ఏజెన్సీ నందు చెల్లనేరాదు కావున ఈ జీఓ ను రద్దు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంత పరిపాలన సౌలభ్యం కోసం షెడ్యూల్ ప్రాంతం మండలాలను కలిపి ప్రత్యేక జిల్లా చేసే విధంగా తీర్మానం చేయుటం, పైన తెలుపబడిన సమస్యలను ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏజెండాలో నమోదు చేసి వాటిపై తీర్మానం చేయాలని కోరడమైనది.

ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జార ఆదినారాయణ ఎమ్మెల్యే అశ్వరావుపేట నియోజకవర్గం లో కలసి మెమోరండం ఇవ్వడమైనది. అనంతరం శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి సంక్షేమ పరిషత్ మాట్లాడుతూ ఈనెల 28న జరగనున్న ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఎజెండలో నమోదు చేసి ఈ క్రింది అంశాలపై తీర్మానం చేయాలని కోరడమైనది. ఏజెన్సీ ప్రాంత గ్రామపంచాయతీలో పేసా చట్టం ప్రకారము మాత్రమే అభివృద్ధి పథకాల తీర్మానాలను అమలు చేసే విధంగా తీర్మానం చేయుట, సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ తో ఏర్పడినటువంటి ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న అన్ని శాఖలు కలెక్టర్ పరిధిలో కాకుండా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పరిధిలోనే పనిచేసే విధంగా తీర్మానం చేయుట.

ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ, ఎస్ డి సి, సబ్ కలెక్టర్ ఆర్డిఓ మరియు మొబైల్ కోర్టులో ఉన్న ఎల్ టి ఆర్ కేసులను తక్షణమే పరిష్కారం కోసం ప్రత్యేక విభాగని ఏర్పాటు చేసి ఐఏఎస్ అధికారిని నియమించి 60 రోజుల్లోనే ఎల్ టి ఆర్ కేసుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తీర్మానం చేయటం. ఏజెన్సీ ప్రాంతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ట్రైబల్ అభ్యర్థిని నియమిస్తున్న విధంగానే కోపరేట్ సొసైటీ పి ఏ సి ఎస్ లో కూడా చైర్మన్ గా ట్రైబల్ అభ్యర్థిని నియమించే విధంగా తీర్మానం చేయుట.

తెలంగాణ రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో గల 31 శాఖల ఉద్యోగ నియమకాలను ఐటీడీఏ ల ద్వారా చేపట్టాలని, ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేద ఆదివాసి రైతులకు సబ్సిడీపై ఇత్తనాలు ఎరువులను జిసిసి ల ద్వారా అందుబాటులో ఉంచే విధంగా తీర్మానాలు. ఏజెన్సీ ప్రాంతంలోని సుమోటోగా నమోదు చేసిన ఎల్ టి ఆర్ కేసుల జడ్జిమెంట్ల పైన అలాగే మొబైల్ కోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంట్స్ లో పున సమీక్షించే విధంగా తీర్మానించాలి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ కలిగిన ఐటీడీఏలను బలోపేతం చేసి ఆదివాసీల ఎదుర్కొంటున్న సమస్యలను ఐటీడీఏ పరిధిలోనే పరిష్కారమయ్యే విధంగా పిఓలకు అధికారాలు కల్పించే విధంగా తీర్మానం చేయాలి. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గతంలో కొనసాగిన యం యస్ యం ఇ పథకాన్ని అమలు చేసే విధంగా తీర్మానం చేయాలి.

పైన తెలుపబడిన సమస్యలను ట్రైబల్ అడ్వైజర్ కమిటీ ఏజెండాలో నమోదు చేసి వాటిపై తీర్మానం చేయాలని కోరడమైనది.

ఈయొక్క కార్యక్రమంలో ఆటా రాష్ట్ర నాయకులు కొమరం కృష్ణ మంకిడి సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా, సనప గోవర్ధన్ జిల్లా కార్యదర్శి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఊకె చైతన్య డివిజన్ అధ్యక్షులు కొత్తగూడెం ,చింత ఉపేందర్ మండల అధ్యక్షులు ఇల్లందు, ఈసాల రామచంద్ర మండల ఉపాధ్యక్షులు ఇల్లందు, రాకేష్, చింత శ్రీనివాస్ ఆటా బచ్చల భాస్కర్ మరియు కిన్నెర వినోద్ మొదలగువారు పాల్గొన్నారు

## ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటిన వైద్య సిబ్బంది



**గుండాల జులై 25 నవభూమి:** గుండాల ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ సుదీప్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న వారు డాక్టర్ సుదీప్, హెచ్ వి భువనేశ్వరి, ఎంటిఎస్ సత్యం, హెల్త్ అసిస్టెంట్లు బిక్ష, రమేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మౌలానాను కలిసిన దండి



**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 25:** సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానాను సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ శుక్రవారం ముత్తగూడెం లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మౌలానాకు పుష్పగుచ్చాలను అందజేసి, శాలువతో సత్కరించి ఆశీస్సులను తీసుకున్నారు. అలాగే ముత్తగూడెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, ఏవైఎఫ్ జిల్లా నాయకుడు మొహమ్మద్ గౌస్ పాషా, పుచ్చకాయల సుధాకర్, శాఖ సభ్యులు దొంతగాని రాజా గౌడ్,బూరనాగేశ్వరరావు,నాతిఉపేందర్, నాగేల్లి అశోక్ , కొచ్చర్లరవి ,గోడ వీరారెడ్డి , కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఇన్వెస్టిచర్ సెర్మోనీ వేడుకలు

### -ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** ఇన్వెస్టిచర్ సెర్మోనీ కార్యక్రమాన్ని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, నియామక పత్రాలను అందించారు.ఈ సందర్బంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..లిటిల్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ ఆధునిక విధానంలో బోధన చేపడుతూ విద్యారంగంలో రానిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థులు బాల్యం నుండే చదువుతో పాటు ఆటపాటలు,సోషల్ సర్వీస్,సంస్కృతిక కార్యక్రమాలతో పాటు నాయకత్వ భోదనలు అవసరమని అన్నారు.అప్పుడే విద్యార్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ ప్రతిభగల పౌరులుగా ఎదుగుతారని భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసెఫ్ పసల, లుకాస్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రవేటీకరణను అడ్డుకుంటాం

## ■ హెచ్ - 142 యూనియన్ వార్షికోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. రామారావు




**పాల్వంచ జులై 25 నవభూమి ప్రతినిది:** విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ కుట్రలను అడ్డుకుంటామని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ - 142) రాష్ట్ర అధ్యక్షుడు కె వి రామారావు అన్నారు. శుక్రవారం కేటీపీఎస్ ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో యూనియన్ 13 వ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత కేటీపీఎస్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. వార్షికోత్సవ సభలో రామారావు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల హక్కుల సాధనకై నిరంతరం పోరాడే కార్మిక సంఘం (హెచ్-142)అన్నారు. కార్మికులు సంఘటితంగా ఉండాలని, ప్రైవేటీకరణను




మూకుమ్మడిగా ఎదుర్కోవాలని సూచించారు. ఉత్తరప్రదేశ్ లో విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఆ పరిస్థితి రాష్ట్రంలో రానివ్వద్దన్నారు. ఆర్టిజన్స్ కు విద్యార్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని అలాగే ఓ%డ%ఏం కార్మికుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని వాటిపై ఇటీవల విద్యుత్ యాజమాన్యాలకు వినతి పత్రాలు ఇచ్చామని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, ప్రాంతీయ నాయకులు ఎస్ శ్రీనివాస చారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎం శివరాం, తోలేం కోటేశ్వరరావు, మధు, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దండికి గ్రానైట్ ఓనర్స్- కూరగాయల సంఘం సభ్యుల అభినందన





**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 25:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన దండి సురేష్ ను గ్రానైట్ ఓనర్స్- కూరగాయల సంఘం సభ్యులు శుక్రవారం అభినందించారు. ఈ మేరకు వరంగల్ క్రాస్ రోడ్డులో గ్రానైట్ ఓనర్స్, ఏదులాపురంలో కూరగాయల సంఘం సభ్యులు కలిసి పూలమాలలు వేసి సాలువులతో సత్కరించారు. అలాగే స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ గంధం రఘురాం, గంధం గోవిందరావు, ఆకుల నాగేశ్వరరావు, గంధం సుధీర్, శెట్టి నరేష్, కూరగాయల సంఘం సభ్యులు బొడ్డు కోటయ్య, కనుగుల రామారావు, ఓరుగంటి రామారావు, లింగస్వామి, రమేష్, బొబ్బిలి శ్రీను, ఆంజనేయులు, రావులపల్లి రమేష్, తేలూరి రామస్వామి ఉన్నారు.

# మంగపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ములకలపల్లి జూలై 25 నవభూమి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంగపేట ములకలపల్లి మండలం డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో పి హెచ్ సి పరిధిలోని రేగులకుంట, నల్లముడి గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు ఏనబై మంది ప్రజలు ఈ హెల్త్ క్యాంప్‌లో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగిందని.సీజనల్ గా వచ్చే జలుబు, జ్వరాలు అలాగే బీపీ వంటి సమస్యల ఉన్నవారు. ఈ క్యాంపులో పాల్గొన్నారు. జ్వర పీడితులు కు మలేరియా మరియు డెంగ్యూ టెస్టులు నిర్వహించడం జరిగినది అని. హెల్త్ క్యాంప్ అనంతరం గ్రామంలో ఆశాలు, సిస్టర్లు, అలాగే డాక్టర్, సిబ్బంది కలిసి ఇంటింటికి తిరిగి ఇండ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండే చిన్న చిన్న పాత్రలను గమనించి ఇంటి యజమానులకు అలా నీరు నిల్వలు ఉండకుండా చూసుకోవాలి అని నీరు నిలవ ఉండటం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ దీపక్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ జ్వరాలు ప్రారంభమవుతాయని ప్రజలు తగు జాగ్రత్తగా ఉండాలని, ఇంటి చుట్టుపక్కల పరిసరాలలో చిన్నచిన్న పాత్రాలు నిరుపయోగంగా ఉన్న డబ్బాలలో టైర్లు కొబ్బరి బొండాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండి దోమలు పెరగడానికి ఆస్కారం ఉంటుందని కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామంలో నీళ్లు నిలబడకుండా చూసుకోవాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వర్షాలు నేపథ్యంలో ప్రజలు కాశి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. వారంలో ప్రతి శుక్రవారం నీరు నిల్వ ఉంచుకునే తొట్ల ను శుభ్రం చేసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ శ్రీకృష్ణ, ధనలక్ష్మి, ఏఎన్ఎం ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ హనుమంతరావు ఆశాలు పాల్గొన్నారు

# రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది

- పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేస్తాం
- సెప్టెంబర్ 7న ఖమ్మంలో జాబ్ మేళా
- రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్





**కొత్తగూడెం జూల్కె 25 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీని బలోపేతం చేయనున్నామని, రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉందని రానున్న ఎన్నికల్లో బిజెపి పొత్తుతో స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ పోటీ చేస్తామని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చెప్పారు. కొత్తగూడెంలోని ఉర్ధ్వాఘర్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు 100 శాతం సీట్లు ఇస్తుందని వివరించారు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు తమ పార్టీకి చెందిన కేంద్ర స్కిల్ డెవలప్మెంట్ మంత్రి జయంత్ సింగ్ చౌదరి ద్వారా జాబ్ మేళాలు ఏర్పాటు చేయిస్తున్నామని చెప్పారు. ఇటీవల హైదరాబాద్లో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో 5000 మంది హాజరైతే అందులో సగం మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. స్టార్ట్ అప్, స్టాండ్ అప్ పద్ధతిలో తాము ముందుకు వెళ్తున్నామని అలాగే ఇంగ్లీషులో స్కిన్ స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇస్తున్నామని తాను కూడా ఉచితంగా ఆన్లైన్ ఇంగ్లీష్ క్లాసులు బోధిస్తున్నానని దిలీప్ కుమార్ చెప్పారు. ఈ విధంగా యువతను ఉపాధి మార్గం చూపటమే తమ లక్ష్యం అన్నారు. సెప్టెంబర్ 7న ఖమ్మంలో ఓ జాబ్ మేళా నిర్వహించబోతున్నట్టు వివరించారు ప్రతిమ జిల్లాలో ఒక జాబ్ మేళా నిర్వహిస్తామని,కొత్తగూడెంలో కూడా నిర్వహించేందుకు నిర్ణయించామని దిలీప్ కుమార్ వివరించారు తమ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రీయ లోక్తాల తరఫున గట్టిగా పోరాడానని తమ నాయకుడు అజిత్ సింగ్ స్వర్గీయతెలంగాణ కోసం మద్దతు ఇచ్చారని వివరించారు. బ్యాంకుల్లో సైతం లోన్లు పించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నానని దిలీప్ కుమార్ వెల్లడించారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అధికారం సాధికారికవైపు అడుగులు వేయాలని కోరారు. అంతకు ముందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జానీ, కొత్తగూడెం సతీష్, మహబూబాబాద్ అధ్యక్షులు వెంకన్న వరంగల్ జిల్లా అధ్యక్షులు, కొత్తగూడెం నాయకులు ప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సొసైటీ ఆఫీస్ ఎదుట యూరియా సరఫరా చేయాలని రైతులు నిరసన







**తల్లాడ, నవభూమి, జూలై 25:** తల్లాడ స్థానిక క సొసైటీ ఆఫీస్ నందు ఉదయాన్నే యూరియా లారీ వచ్చిన విషయాన్ని రైతులు గమనించి పెద్ద ఎత్తున సొసైటీ కేంద్రానికి చేరుకున్నారు. మూడు నాలుగు వందల మంది రైతులు యూరియా అవసరమై సొసైటీ ఆఫీస్కు చేరుకున్నారు ఒక లోడ్ లో కేవలం 200 కట్టలు ఈ సొసైటీ కి వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. మిగిలిన సగభాగాన్ని ఎక్కడికో తరలించే క్రమంలో బాజాప రైతు నాయకులు ఆపతి వెంకట రామారావు సొసైటీ కేంద్రానికి చేరుకొని ఆ తరలించే లారీని ఆపి రైతులకు తగినంత యూరియాని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న తరుణంలో తల్లాల్లో పెద్ద సొసైటీ కేవలం ఇప్పటివరకు నామమాత్రంగానే యురేను సరఫరా చేశారని రైతులు వాపోయారు రైతులకు సరిపడా యూరియా అవసరమైనందున కాబట్టి రైతులకు సరఫరా చేయాలని సొసైటీ ఆఫీస్ ముందు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజాపా ఆపతి వెంకట రామారావు, కిసాన్ మోర్చా నాయకులు, రైతులు ఏకుపాటి శ్రీనివాసరావు, పులబాల నరసరావు, తాటిపల్లి శ్రీనివాసరావు, నల్లగట్ల నాగేశ్వరరావు, జములా రెడ్డి, కొట్టేటి సుబ్బారెడ్డి, మొక్క తిరుపతిరావు, చీరాల వెంకటేశ్వర్లు, రేగల లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# త్వరలో జర్నలిస్టులకు కొత్త అక్రిడిడేషన్లు: మంత్రి పొంగులేటి

**ఖమ్మం-నవభూమి:** జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్టలకు కొత్త అక్రిడిటేషన్లు ఇస్తామని ప్రకటించారు.

గురువారం ఖమ్మం జిల్లాలోని వైరాలో టీయూడబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గో జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వచ్చేవారంలో అక్రిడిటేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డులు ఇస్తామని వెల్లడించారు.

ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీంకోర్టులో ఉండటంతో న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని మాటిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఉద్ఘాటించారు. జర్నలిస్టులకు అన్నివిధాలా అండగా ఉంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ఘనంగా వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు




**కారేపల్లి, నవభూమి, జులై25 :** వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు కారేపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం కారేపల్లి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు పలు కార్యక్రమాలను చేశారు. కారేపల్లి సంత అవరణం, కారేపల్లిలో దుగ్గినేని చంద్రశేఖర్ నూతనంగా ప్రారంభించిన వెంచర్ లో వైరా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేయగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, బానోత్ దేవ్లానాయక్, డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, గుగులోత్ భీముడు, పెద్దబోయిన ఉమాశంకర్, మహమ్మద్ యాకూబ్ అలీ, పొలగాని శ్రీనివాస్, తొగర శ్రీనివాసరావు, పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో పేదవారికి న్యాయం: 2912 తెల్ల రేషన్ కార్డుల పంపిణీ

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు జులై 25 నవభూమి ప్రతినిధి:** ప్రజాభివృద్ధి, సంక్షేమ రంగాల్లో తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుట్ట మల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తెల్ల రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అర్హులైన లబ్ధిదారులకు 2912 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గత పదేళ్లకాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేని దుస్థితిపాలనపై తీవ్రంగా విమర్శ చేశారు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల సమాజంలోని బలహీన వర్గాల ప్రజల అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని తద్వారా వారు ఆర్థికంగా ఎంతగానో నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాపాలనలోని ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఇప్పటికే రేషన్ కార్డుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సైతం పంపిణీ ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు, పీర్నాకి నవీన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారీ వర్షాలు.. జనం బెంబేలు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, జూలై 25 :** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో.. హైదరాబాద్‌తోపాటు నగర శివారు ప్రాంతాల్లో గత రెండ్రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈ వర్షాల కారణంగా ప్రజలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మరో రెండ్రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఏరియా హాస్పిటల్‌ను పరిశీలించిన డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రవిబాబు

**ఇల్లెందు జులై 25 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ఏరియా హాస్పిటల్ ను శుక్రవారం డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు ఏరియా మొత్తం సరౌండింగ్ పర్యవేక్షించారు. బిల్డింగ్ పైన రూఫ్ లీకేజ్ వాటర్ స్టోరేజ్ ఎక్కడ ఉందో పరిశీలించారు. హాస్పటల్ మొత్తం వార్డులు మొత్తం కలియతిరిగి పరిశీలించారు. వర్షాల కారణంగా విష జ్వరాలు రాకుండా డాక్టర్లకు, హెడ్ సిస్టర్లకు శానిటేషన్ స్టాఫ్ అందరికీ జాగ్రత్త ఉండాలని సూచించారు. వైద్యశాలలో కావలసిన సదుపాయాల గురించి సూపర్డెంట్ డాక్టర్ హర్షవర్ధన్, ఆర్ ఎం ఓ డాక్టర్ రామ్ నివాసిని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోగుల పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట డాక్టర్ హర్షవర్ధన్ సూపర్డెంట్, డాక్టర్ రామ్ నివాస్ ఆర్ ఎం ఓ, డాక్టర్ మాధురి రేడియాలజిస్ట్, డాక్టర్ సింధు గైనకాలజిస్ట్, డాక్టర్ తేజస్విని ఈ ఎన్ టి, డాక్టర్ కనకరాజు, సివిల్ సర్జన్ డాక్టర్ సంధ్యారాణి, ఫిజియోథెరపీ హెడ్ సిస్టర్ లు భవాని ఫర్జానా, భారతి, అర్మిలా ఐ సి ఎన్ మినిస్ట్రీయల్ స్టాఫ్ రాహుల్ ఫార్మసిస్టు రజినిశానిటేషన్ సూపర్వైజర్ జగదీష్ ఈసిజి టెక్నీషియన్, ఎలక్ట్రిషన్ దయాలసిస్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు..









## తెలంగాణ రాష్ట్ర వంశరాజ్ కుల సంక్షేమ సంఘం

# ఉపాధ్యక్షులుగా సింగం వెంకన్న నియామకం

- ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు
- సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా
- సభ్యుల సమస్యల పరిష్కారానికి పాటుపడతా
- సింగం వెంకన్నకు 2 పదవుల పట్ల వెల్లివిరిసిన హర్షం



**కామేపల్లి, నవభూమి, జూలై 25 :** తెలంగాణ రాష్ట్ర వంశ రాజ్ కుల సంక్షేమ సంఘం ఉపాధ్య క్షులుగా కామేపల్లి మండలం తాళ్ళగూడెం గ్రా మానికి చెందిన సింగం వెంకన్న నియమితుల య్యారు.వెంకన్నను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం పాండు

శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు.

అదేవిధంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమిస్తూ అదనపు బాధ్యతలు అప్పగించారు.వెంకన్న నియామకం పట్ల వంశరాజ్ కుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.కాగా సంఘాభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, ఖమ్మం, వరంగల్ జిల్లాల ఇన్చార్జిగా నియమితులైన సింగం వెంకన్న ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం,కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుంది అన్నారు.

## పంటల వివరాల నమోదులో

# డాటా వినియోగానికి యూనివర్సిటీ ప్రతిపాదనలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 25 :** సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సాగవుతున్న పంటల విస్తీర్ణం అంచనా వేయటం ద్వారా రానున్న కాలంలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వీలుంటుందని, కావున వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు బృందం ముందస్తు అంచనా వేయటానికి అవసరమైన సాంకేతిక పరిజానం మరియు ఇతర వసతులను ఉపయోగించి ఆగస్టు, సెప్టెంబర్ మాసాల వరకు రాష్ట్రంలో పంటల వారిగా సాగవుతున్న విస్తీర్ణాన్ని అంచనా వేయడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని, వాటి అమలుకు అవసరమైన నిధులు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రభుత్వం అమలు చేయనున్న పంటల భీమా పథకానికి సమగ్ర సాంకేతిక పరిజానాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను ఆదేశించారు.

ఇంతకుముందు వివిధ సాంకేతిక సంస్థలతో జరిపిన



సంప్రదింపులకు కొనసాగింపుగా జరిగిన ఈ సమావేశంలో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తాము ఇంతకుముందు ఆధారంగా స్విట్జర్లాండ్ సంస్థ భాగస్వామ్యంతో కలిసి చేసిన ప్రయోగాలను మరియు ఆ సాంకేతికత ఆధారంగా వానాకాలంలో పంటల నమోదులో వివిధ రాష్ట్రాలలో సాధించిన ఖచ్చితత్వాన్ని మంత్రివర్యులకు తెలియజేశారు.

# ఉరేసుకుని కేటీపీఎస్ ఉద్యోగి బల వన్మరణం



**పాల్వంచ జులై 25 నవభూమి ప్రతినిది:** అనారోగ్య కారణంతో ఉరేసుకుని కేటీపీఎస్ ఉద్యోగి బలవన్మరణానికి పాల్పడ్డ సంఘటన కేటీపీఎస్ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేటీపీఎస్ కర్మాగారంలో ఫోర్ మెన్ గ్రేడ్-1 గా పనిచేస్తున్న ముల్లపూడి రామ్ నీల్ ప్రసాద్(48) కొద్దికాలంగా మద్యానికి బానిసై, అనారోగ్యానికి గురైయ్యాడు. కుటుంబ సభ్యులు కొత్తగూడెం లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చూపించగా, లంగ్స్ ప్రాబ్లం ఉందని, మందులు వాడాలని వైద్యులు సూచించారు. అప్పటినుండి మానసికంగా కృంగిపోయాడు. శుక్రవారం ఉదయం బాంబే కాలనీ లోని తన క్వార్టర్ లో ఉన్నరూమ్ లో పడుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పాడు. మధ్యాహ్నం డ్యూటీ ఉండటంతో, కుటుంబ సభ్యులు తలుపు కొట్టి అతనిని నిద్ర నుండి లేపేందుకు ప్రయత్నం చేశారు. కాని తలుపులు తీయలేదు. తలుపు డోర్ గట్టిగా తీసేసరికి, సీలింగ్ ఫ్యాన్ కు ప్లాస్టిక్ తాడుతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఉరి నుండి తప్పించి, వెంటనే కేటీపీఎస్ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతిపై తమకు ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యులు స్పష్టం చేశారు. మృతునికి భార్య స్నేహలత,సుస్మిత, సాయి తన్మయిఅనే ఆడపిల్లలున్నారు. కుటుంబ సభ్యులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే, జిల్లా కార్యదర్శి కృషితో ముస్లింలకు 2 స్మశానాలు

### రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం జిల్లా 25 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కొత్తగూడెం మూర్రేడు వాగు వద్ద ఉన్న ఖాబ్రాస్తాన్ (స్మశాన వాటిక) కు సిసి రోడ్లకు రూ. 20 లక్షలు నిధులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా చొరవతో మంజూరు అయ్యాయాన్ని అతి త్వరలో సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఖురేషి తెలిపారు.ఈ స్మశాన వాటిక గత 50 - 60 సంవత్సరాల నుంచి వాడకంలో ఉందని పెరుగుతున్న జనాభా దృష్టిలో పెట్టుకొని భూమి సరిపోవట్లేదని ఈ విషయమై ఎమ్మెల్యే కూనంనేని దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిని దాంతోపాటు చుంచుపల్లి మండలంలో ఉన్న సుమారు ఎకరం 10 గుంటల భూమిని అతి త్వరలో ముస్లిం సోదరులకు ఇప్పించడానికి సానుకూలంగా స్పందించారని గత నెల నుండి మండల సర్వేయర్లు తమ ట్రైనింగ్ లో ఉన్న కారణంగా కొంత ఆలస్యం జరిగిందని త్వరలో పాత కొత్తగూడెం లో ఉన్న సుమారు మూడు ఎకరాల భూమి అక్రమణకు గురైందని వారికి తొలగించి ముస్లింల స్మశాన వాటిక కొరకు ఉర్దూ ఘర్ కమిటీ కృషి చేస్తుందని ఒక ప్రకటనల్లో నయీం ఖురేషి తెలిపారు

# పేద ప్రజల వద్దకే ప్రజా పాలన..

## ఇదే ఇందిరమ్మ రాజ్యం: ఎమ్మెల్యే కోరం కనకయ్య







**ఇల్లెందు జులై 25 నవభూమి ప్రతినిధి:** ఇల్లందు మున్సిపాలిటీ గత బిఆర్ఎస్ పార్టీ సర్కార్ హయాంలో ఐదేళ్లలో ఏనాడు ఎమ్మెల్యే ని కలిసే అవకాశం ప్రజలకు దక్కలేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకే ఎమ్మెల్యేలు, మంత్రులు, వస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1- 24 వార్డులలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మరియు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల గృహాలకి స్వయంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య లబ్ధిదారులు ఇళ్ళకు వెళ్లి స్వయంగా చెక్కులను మరియు రేషన్ కార్డులను అందించి, ప్రతి వార్డులో ప్రజల సమస్యలనీ అడిగి తెలుసుకుంటూ, పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని అధికారులను సూచించిన ఎమ్మెల్యే కోరం. వార్డులోని ప్రజలు జననేత అయిన, ఎమ్మెల్యే కోరం కనకయ్య కి అడుగడుగునా జనం నిరాజనం పడుతూ, హారతులు ఇస్తూ, పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు దమ్మలపాటి వెంకటేశ్వరరావు, శ్రీమతి యదలపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు దొడ్డా డానియల్, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పత్తి స్వప్న, వార రవి, అంకపాక నవీన్, ఆజాం, కొక్కు నాగేశ్వరరావు,1-24 వార్డుల కార్యకర్తలు సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, బొత్స ఎంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, మేకల శ్యాం, ఎండి యాకూబ్, చనమల రామకృష్ణ, సాతెల్ల గిరి, నేలమర్రి నాగరాజు, మలిపెద్ది కమలాకర్, తుపాకుల సైదులు, రవిశంకర్, మెరుగు కార్తీక్, స్కూటీ శీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పండు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, ఎస్కే సలీం, ఆవునూరి గణేష్, బొజ్జ రాణి, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, కొండపల్లి సంపత్, బిల్లా కంటి పద్మ, ఉలింగ సతీష్, జీవి భద్రం, లింగంపల్లి శ్రీనివాస్, బొబ్బిలి సాగర్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శీను, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అను బాబు, యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్, చింతలచెరువు వేణు, నిలపు రమేష్, చిన్ని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, బండి ఆనంద్, డి శివకుమార్, మేకల రాజేష్, వీర, పింగిలి నరేష్, మహిళా కమిటీ, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు (కెఆర్ఆర్ఏ) భారీ మెజార్టీతో విజయం
- సంబరాలు జరుపుకున్న ఏజెంట్లు
- అభినందనలతో ముంచెత్తిన ఊరేగింపు





**ఖమ్మం రూరల్, నవభూమి, జులై 25:** ఖమ్మం రూరల్ మండలం రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు 15 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మండలంలో అసోసియేషన్ పరిధిలో మొత్తం 184 ఓట్లు ఉన్నాయి. శుక్రవారం ఈ కమిటీకి నూతనంగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో అంబాలతో బానోతు సత్యనారాయణ, హుస్సేన్ లు పోటీ పడ్డారు. ఎన్నికలలో 164 మంది ఏజెంట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంబాల వెంకటేశ్వర్లు సమీప అభ్యర్థి సత్యనారాయణపై 15 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల అధికారులు అంబాల వెంకటేశ్వర్లును నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రకటించారు. దుంపల ఉపేందర్ సెక్రెటరీగా, ఉపాధ్యక్షుడిగా ఎర్ర నాగులు, సతీష్, జాయింట్ సెక్రటరీగా, పసుపులేటి వెంకట్, ట్రెజరీగా మల్లాద్రి మల్లయ్య భారీ మెజారితో గెలుపొందారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏజెంట్లు టపాసులు కాలుస్తూ అంబాలను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. అంబాల ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు,



ఏజెంట్లు, రియల్ ఎస్టేట్ రంగాల యాజమాన్యాలు హర్షం ప్రకటించారు.

# పెరుగుతున్న మున్నేటి వరద ప్రవాహం.. అధికారులని అలర్ట్ చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం నవభూమి, జులై 25:** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మున్నేటి వరద ప్రవాహం అంతకంతకు పెరుగుతోంది. ఖమ్మంతోపాటు మున్నేటికీ ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తోండటంతో మున్నేరుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నగరంలో మున్నేటి వరద ప్రవాహాన్ని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(గురువారం జులై 24) పరిశీలించారు. మున్నేటి వరద పరిస్థితిని పరిశీలించి అక్కడి నుంచే అధికారులతో మాట్లాడారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఉన్నతాధికారులతో మాట్లాడి యంత్రాంగమంతా అప్రమత్తం కావాలని ఆదేశించారు. గత ఏడాది కనీవిని ఎరుగని రీతిలో మున్నేటికి వరద ముప్పు రావడంతో వందలాది మంది నిరాశ్రయులుగా మారారని చెప్పుకొచ్చారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మున్నేటి పరివాహ ప్రాంతాల ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకి మార్గనిర్దేశం చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం జరగడానికి వీల్లేదని.. అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ధేశించారు. వర్షాల పరిస్థితి ఎలా ఉంది.